www.aksharamtelugudaily.com
సుఫల
అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
మంగళవారం , 7 మే 2024 పేజీలు : 4

ఈవిఎం కమిషనింగ్ ప్రక్రియ అప్రమత్తంగా పూర్తి చేయాలి

- పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్
- రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియ, పోస్టల్ బ్యాలెట్ ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం తనిఖీ చేసిన పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి

వివరాలు 2లో

కాంగ్రెస్ పార్టీని నిలదీయండి

- హామీలు అమలు చేసే వరకు పోరాటం ఆగదు
- కొప్పుల ఈశ్వర్ గెలుపును అడ్డుకోలేరు
- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

2లో..

పెద్దపల్లి/గోదావరి ఖని, అక్షరం న్యూస్: కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఓట్లు వేయమని వస్తే తగిన బుద్ధి చెప్పాలని పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్.పార్టీ అధ్యక్షులు, రామగుండం నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా బీ.ఆర్.ఎస్. పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. సోమవారం అంతర్గం మండలంలోని అకేనపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి ఉపాధి హామీ కూలీలను కలిశారు. పెద్దపల్లి ఎం.పీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బి.అర్.ఏస్. ప్రభుత్వంపై పోరాటం చేస్తూనే ఉంటుందని, తాము ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తామని అన్నారు.

బీఆర్ఎస్ నాయకులపై దాడులు

అవివేకం

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- బీఆర్ఎస్ నాయకులు శంకర్ గౌడ్ ను పరామర్శ

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్షరం న్యూస్: తమ పార్టీ నాయకులు కార్యకర్తల పై దాడులు చేయడం అవివేకమన్నారు. రాజకీయంగా ఎదుర్కొలేని దుష్ట శక్తులు ఈ చర్యలకు పాల్పడుతున్నారని కార్యకర్తలు సంమనయం పాటించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇటీవల మండలం లోని బేగంపేట లో ఒకరు దాడి చేయగా గాయపడిన ఆ గ్రామ తాజా మాజీ సర్పంచ్ బుర్ర పద్మ భర్త శంకర్ గౌడ్ ను సోమవారం కేటీఆర్ హైదరాబాద్ కు పిలుపించుకొని ఆరోగ్య పరిస్థితి పై అడిగి తెలుకొని ఆయన కు దైర్యం చెప్పారు. బేగంపేట గ్రామం లో ఉద్యమ కాలం నుంచి బీఆర్ఎస్ లో క్రియాశీలకంగా పని చేస్తున్న తమ నాయకుడు శంకర్ గౌడ్ కు ప్రజల ఆదరణ సంపూర్ణ మద్దతూ ఉందన్నారు. ఆయన భార్య ఒకేసారి ఎంపీటీసీ గా రెండవ పిదప సర్పంచ్ గా ఎన్నికైనట్లు తెలిపారు. పదేళ్లు గా గ్రామ అభివృద్ధి కి తోడ్పాతున్న క్రమం లో వారి ఎదుగుదలను ఓర్వలేక వారిపై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

2లో..

కష్ట సుఖాల్లో అండగా ఉంటా..

ఆదరించండి

- చుట్టపు చూపుగా వచ్చి పోయే వారికి ఓటుతో బుద్ధి చెప్పండి
- బీ.ఆర్.ఎస్. పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

బెల్లంపల్లి /పెద్దపల్లి (అక్షరం న్యూస్)

అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన గ్యారెంటీ హామీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పిన కాంగ్రెస్ కు గుణపారం చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ ఎం.పీ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు.ఎన్నికల కోడ్ వచ్చిందని సాకులు చెబుతూ సమయం దాట వేస్తున్నారని ఆరోపించారు. సోమవారం రోజు బెల్లంపల్లి పట్టణంలో మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్. పార్టీ నుండి పోటీ చేయడానికి మాజీ ముఖ్యమంత్రి తనకు అవకాశం కల్పించారని తెలిపారు. నియోజక వర్గ ప్రజలు సహాయ సహకారాలు,అందించి తనను ఆశీర్వదించాలని కోరారు.తను నిత్యం ప్రజల్లో

మిగతా2 లో..

ఈవిఎం కమిషనింగ్ ప్రక్రియ

అప్రమత్తంగా పూర్తి చేయాలి

రామగుండం, పెద్దపల్లి జిల్లా మే -06 అక్షరం న్యూస్: పార్లమెంట్ ఎన్నికల కోసం ఈవీఎం యంత్రాల కమీషనింగ్ ప్రక్రియను అధికారులు అప్రమత్తంగా పూర్తి చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ రామగుండం ఎన్టీపీసీ లోని టిటిఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈవిఎం యంత్రాల కమీషనింగ్ ప్రక్రియను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి పరిశీలించారు. లిపెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో అదనపు బ్యాలెట్ యూనిట్ల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి, ఈవిఎం యంత్రాల కమీషనింగ్ ప్రక్రియ ప్రారంభించా మని అన్నారు. రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 260 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వీటికి 1001 బ్యాలెట్, 371 కంట్రోల్ యూనిట్లు, 377 వివిప్యాట్ లు కమీషనింగ్ చేయాలని అన్నారు. ఈవిఎం యంత్రాలు కమీషనింగ్ చేసే సమయంలో ఈవిఎం, వివిప్యాట్ నెంబర్లను ఒకటికి పదిసార్లు పరిశీలించాలని, యంత్రాలను కమీషనింగ్ చేసి సీల్ చేసే సమయంలో అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అనంతరం రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి తనిఖీ చేసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కుమార స్వామి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జీవితంలో మొదటి విజయం ప్రేరణతో

మరిన్ని విజయాలు సాధించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు క్రమశిక్షణ చాలా కీలకం
- జిల్లాలో ఉపాధ్యాయుల కృషి ఫలితంగా మెరుగైన ఫలితాలు సాధిస్తున్నాం
- 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, ఫలితాల సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయులను సన్మానించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, ప్రతినిధి మే -06 అక్షరం న్యూస్: జీవితంలో సాధించిన మొదటి విజయం ప్రేరణతో మరిన్ని విజయాలు సాధించాలనీ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో 10వ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, ఫలితాల సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యయలను సన్మానించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో పెద్దపల్లి జిల్లాలో అద్భుతమైన ఫలితాలను సాధించిందని, మన జిల్లాలో 7,716 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 7,432 మంది విద్యార్థులు (96.32%) ఉత్తీర్ణత సాధించారని కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, వివిధ శాఖల అధికారులు చేసిన కృషి, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించడం, విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ, పౌష్టికాహారం అందిస్తూ మార్నింగ్ వేకప్ కాల్స్, ఇంటి వద్ద ఫాలో అప్ చేయడం వంటి చర్యల ఫలితంగా మంచి ఫలితాలు వచ్చాయని, సప్లిమెంటరీ పరీక్షలో మిగిలిన విద్యార్థులు ఉత్తీర్ణత సాధించే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే సంవత్సరంలో సైతం 10వ తరగతి విద్యార్థులపై ముందు నుంచి ప్రత్యేక శ్రద్ధ వహించి మరింత మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని, వచ్చే సంవత్సరం మరింత ఎక్కువ సంఖ్యలో విద్యార్థులకు సన్మానం నిర్వహించాలని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు వారి అభిరుచుల ప్రకారం ఆశయాలను నిర్దేశించుకోవాలని, వాటి సాధన కోసం నిర్విరామంగా, క్రమశిక్షణతో కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. మనకు నైపుణ్యం ఎంత ఉన్నప్పటికీ క్రమశిక్షణ, పట్టుదల లేకపోతే గొప్ప స్థాయికి చేరుకోలేమని, క్రమశిక్షణ పట్టుదల ఉంటే నైపుణ్యం తక్కువ ఉన్న వివిధ అంశాలను నేర్చుకొని గొప్ప స్థాయికి చేరుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. మన జీవితంలో 10వ తరగతి ఫలితాలు మొదటి మెట్టు మాత్రమేనని, ఇదే విధంగా భవిష్యత్తులో సైతం క్రమశిక్షణతో వ్యవహరించి మంచి ఫలితాలు సాధించాలని, మన జీవితంలో మనం సాధించిన తొలి విజయాన్ని కొనసాగించాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. వచ్చే సంవత్సరంలో 10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు అవసరమైన సహాయ, సహకారాలు, గైడెన్స్ అందిస్తూ మెంటర్ గా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివి 10/10 జీపిఏ సాధించిన విద్యార్థులు తమ అనుభవాలను తెలియజేశారు. అనంతరం 10/10 జిపిఏ సాధించిన 6 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, 18 మంది ప్రభుత్వ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల విద్యార్థులను, ఉపాధ్యాయులను, అధికారులను కలెక్టర్ సన్మానించారు. జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాల జూలపల్లి చారుబాశిని, పిట్టల శ్వేత, జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల పెద్దపల్లి కి చెందిన పెండ్యాల అద్వైత, రామగుండం మండలం టిఎస్ఎంఎస్ లింగాపూర్ పాఠశాలకు చెందిన సిహెచ్ చందన, ఏ సాహితి, కేజీబీవీ పాఠశాల రామగిరి చెందిన శీలం అక్షయలను, పాఠశాల ఉపాధ్యాయ, ప్రధానోపాధ్యాయులను సన్మానించారు. అదేవిధంగా గుజరాత్ వాదనగర్ లో జరిగే జాతీయ స్థాయి ప్రేరణ శిక్షణకు పెద్దపెల్లి జిల్లా నుండి ఎంపిక కాబడిన అప్పన్నపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి మొహమ్మద్ అలీ రిషన్, ఓదెల మండలం తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థిని పరిశే అభిజ్ఞ ను సన్మానించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, పాఠశాల అకాడమిక్ అధికారి పి.ఎం. షేక్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మేరాజ్ మహమూద్, ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు,విద్యార్థినీ, విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కష్ట సుఖాల్లో అండగా ఉంటా ఆదరించండి

(మొదటి పేజీ తరువాయి)

నవదుర్గ
ట్రేడర్స్

ఉంటూ అందరికీ అందుబాటులో ఉంటానని తాను ప్రజల కోసం పనిచేసే సాదా సీదా మనిషినని,ఈ ప్రాంతానికి చెందిన సింగరేణి కార్మికుడిగా సేవ చేస్తాననీ అన్నారు.తెలంగాణ ఉద్యమం పునాది నుండి పని చేసి ప్రజల అభిమానాన్ని పొందానని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల్లోనే ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజా సమస్యలపై ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. సింగరేణి కార్మికుడిగా తనకు అవకాశం కల్పిస్తే ప్రజా సమస్యలపై పార్లమెంటులో ప్రశ్నిస్తానని అన్నారు. ఇంత వరకు పెద్దపల్లి నుండి గెలిచిన అభ్యర్థులంతా ఇతర ప్రాంతాలకు చెందిన వారని చుట్టపు చూపుగా వచ్చి పోయే వారని విమర్శించారు.ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తనకు అవకాశం కల్పించాలని కొప్పుల ఈశ్వర్ ప్రజలను అభ్యర్థించారు.

బీఆర్ఎస్ నాయకులపై దాడులు అవివేకం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల్లో పోటీ చేసి గెలివలేని అరాచక వాదులు తమ నాయకులు కార్యకర్తల పై దాడులకు ఉసిగొలపుతున్నారని దాడులు చేసిన వారిని ఉపేక్షించేది లేదని చట్ట ప్రకారం చర్యలు చేపట్టగలమన్నారు. దాడుల పట్ల ఎవరు భయపడవలసిన అవసరం లేదని తమ పార్టీ ఆధ్వర్యంలో లీగల్ సెల్ ఏర్పాటు చేసామని ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన వెంటనే సెల్ కు తెలిపాలి అన్నారు. తమ అధినేత కేటీఆర్ ఎన్నికల ప్రచారం లో బిజీగా ఉన్నప్పటికీ నన్ను తన దగ్గర కు పిలిచి మనోధైర్యం కల్పించడం పట్ల శంకర్ గౌడ్ కేటీఆర్ కు మాజీ మంత్రి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్ సింగ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

కాంగ్రెస్ పార్టీని నిలదీయండి

(మొదటి పేజీ తరువాయి)

అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన వాగ్దానాలను నెరవేర్చకుండా, ప్రజలను మభ్యపెట్టి, మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి తగిన రీతిలో బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు.సింగరేణి కార్మికుడి బిడ్డగా కొప్పుల ఈశ్వర్ ను పార్లమెంట్ కు పంపించే బాధ్యత మనందరిపై ఉందని ప్రజలను ఉద్దేశించి అన్నారు. స్థానికుడిగా పేరున్న కొప్పుల ఈశ్వర్ కు మద్దతు తెలిపాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్.పి.టి.సి. ఆముల నారాయణ, గ్రామ మాజీ సర్పంచ్ మెరుగు పోచం,తో పాటు నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆఎస్ రాష్ట్రానికి చేసిందేమీ లేదు...

- బోనకల్ రోడ్ షోలో మంత్రి పొంగులేటి
- దేశ సంపద ప్రజలకు చెందాలనేదే రాహుల్ నినాదం: భట్టి

ఖమ్మం / ఖమ్మం రూరల్ / మే 6 / అక్షరం న్యూస్ బోనకల్: పదేళ్లుగా దేశాన్ని పాలించిన బీజేపీ కేంద్ర ప్రభుత్వం, మొన్నటి వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం మన తెలంగాణకు చేసింది ఏమీ లేదని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం మధిర నియోజకవర్గం పరిధి బోనకల్ లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డితో కలిసి రోడ్ షో నిర్వహించి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. కేంద్రం గాడిద గుడ్డు మాత్రమే ఇచ్చిందని ఎద్దేవా చేశారు. మతాలు, కులాల మధ్య చిచ్చు పెడుతూ.. మోదీ అందరినీ ముంచారని అన్నారు. ఇప్పటికే రెండు సార్లు అధికారంలో ఉండి.. అన్నీ నిర్వీర్యం చేశారని, ఈసారి తిరిగి అధికారంలోకి వస్తే రాజ్యాంగ వ్యవస్థనే దెబ్బతీస్తారని తెలిపారు. రిజర్వేషన్లు ఎత్తివేసి నిరంకుశంగా వ్యవహరిస్తారని తెలిపారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే ప్రజాస్వామ్యం బతుకుతుందని, అందరూ హస్తం గుర్తుపై ఓటెయ్యాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డికి భారీ మెజారిటీ అందించాలని కోరారు.

మాది పేదల ప్రభుత్వం: భట్టి

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం అందేలా పరిపాలన సాగుతోందని, ముమ్మాటికీ తమది పేదల ప్రభుత్వమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ప్రజలకు లబ్ధి కలిగేలా తమ విధానాలు ఉంటున్నాయనీ చెప్పారు. బీజేపీ దేశ సంపదను దోచుకుంటో%శీ%దని తెలిపారు. నల్లధనం రప్పించి ప్రతి ఒక్కరి ఖాతాలో డబ్బులు జమ చేస్తామన్న ప్రధాని.. ఇంతవరకు ఎందుకు ఆచరణలో చూపలేదని ప్రశ్నించారు. గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం మరిచిందన్నారు. తమ పాలనలో 65 లక్షల మందికి రైతుబంధు వేశామని చెప్పారు. కేసీఆర్ దద్దమ్మలు, సన్నాసులు.. అంటూ పెద్ద పదాలను ఉపయోగిస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని చెప్పారు. ఒకప్పుడు జొన్న చెలతో.. బుడం దోసకాయలతో కనిపించిన భూములు ఇప్పుడు సస్యశ్యామలంగా మారుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ నేత జెట్టి కుసుమ కుమార్ , సీనియర్ నాయకులు కోట రాంబాబు, జెడ్పీటీసీ మోదుగు సుధీర్ బాబు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం ముస్లిం ఎజెండాను

అమలు చేస్తున్నాయి

- భవిష్యత్తులో ఆ పార్టీలతో హిందువులకు ప్రమాదం
- హిందూ రిజర్వేషన్లను ముస్లిములకు ఇచ్చింది కాంగ్రెస్సే
- దళిత, ఆదివాసి రిజర్వేషన్లలో కోత..
- కోర్టు ఆక్షేపించినా చట్టం చేసింది..
- మోదీ నాయకత్వంలో బలమైన దేశంగా భారత్..
- ఆటోమొబైల్, ఫార్మా రంగాల్లో రెండవస్థానం..
- 25కోట్లమందికి పేదరికం నుండి విముక్తి..
- జగదల్పూర్-పెద్దపల్లి-ధర్మపురి-నిజామాబాద్ రోడ్డు..
- బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా

పెద్దపల్లి ప్రతినిధి మే 6 అక్షరం న్యూస్: కాంగ్రెస్ భారత రాష్ట్ర సమితి ఎంఐఎం పార్టీలు ముస్లిం ఎజెండాను అమలు చేస్తున్నాయని భవిష్యత్తులో ఆ పార్టీలతో హిందూ సమాజానికి పెను ప్రమాదం సంభవించనున్నానని భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పేర్కొన్నారు. దళిత, ఆదివాసి, ఓబిసి రిజర్వేషన్లను ముస్లీములకు ఎల్ల కట్టపెట్టిందో ఆ పార్టీ మేనిఫెస్టో చూస్తే కాంగ్రెస్ నిజస్వరూపం తెలిసిపోతుందని భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డా సంచలన వ్యాఖ్యలు చేశారు. పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గోమాసే శ్రీనివాసుకు మద్దతుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న నడ్డా కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీలపై పదునైన విమర్శలు చేశారు. బిజెపికి నాలుగువందల సీట్లు ఇస్తే రిజర్వేషన్లు ఎత్తేస్తారని కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు అసత్య ప్రచారం చేస్తున్నాయన్నారు. మతపరమైన రిజర్వేషన్లు చేయరాదని అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారని, అయినా ముస్లీములకు 4శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి నాలుగు సార్లు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నించి విఫలం అయిందని గుర్తు చేశారు. కోర్టు ఆదేశాలను పక్కన పెట్టి చట్టం చేసి మరీ నాలుగు శాతం రిజర్వేషన్లను అమలు చేసిన రజాకర్ పార్టీగా కాంగ్రెసును నడ్డా అభివర్ణించారు. ముస్లీములకు ఇచ్చిన రిజర్వేషన్లు ఎవరి కోటా నుండి ఇచ్చారని ప్రశ్నించారు. కర్ణాటకలో సైతం ఇదేవిధంగా ముఖ్యమంత్రి సిద్దరామయ్య ముస్లీములకు రిజర్వేషన్లు ప్రకటించినట్లు తెలిపారు. తాము తెలంగాణాలో అధికారంలోకి వచ్చిన వెంటనే మతపరమైన రిజవేషన్లు ఎత్తేస్తామని స్పష్టం చేశారు.

ఆర్థికమైన శక్తిగా భారత్..

మోదీ నేతృత్వంలో భారత్ అన్ని రంగాల్లో దూసుకుపోతున్నదని 8శాతం జిడిపితో 5వ స్థానానికి చేరుకుందన్న ఆయన, ఆటోమొబైల్, ఫార్మా రంగాల్లో ప్రపంచంలోనే రెండవ స్థానానికి చేరుకుందని ఆనందం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి జన ఔషద కేంద్రాల ద్వారా అతితక్కువ ధరకే నాణ్యమైన మందులను అందిస్తున్నట్లు తెలిపారు. మేడ్ ఇన్ చైనా నుండి మేడ్ ఇన్ ఇండియా వస్తువులను తయారు చేసుకునే స్థాయికి భారత్ పయనించడం చారిత్రాత్మక విజయమని అభివర్ణించారు. హిర పేరుతో దేశంలో 56వేల కిలోమీటర్ల రహదారులు, 52వేల కిలొమీటర్ల రైల్వే లైన్ల విద్యుతీకరణ, 26వేల కిలోమీటర్ల ఇంటర్నెట్ లైన్ల విస్తరణ, 2లక్ష గ్రామాల్లో సిఎస్సి సెంటర్ల ఏర్పాటు, 148 విమానాశ్రాయాల నిర్మాణం వంటి వాటిని విజయవంతంగా పూర్తి చేసినట్లు వివరించారు.

25కోట్ల మందికి పేదరికం నుండి విముక్తి..

ప్రధాని అన్నయోజన పథకంలో భాగంగా అయిదేళ్ళుగా 80కోట్ల ప్రజలకు ఉచితంగా బియ్యం, పప్పులు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్న నడ్డా 25కోట్ల మంది నిరుపేదలను పేదరికం నుండి విముక్తి చేయడం జరిగిందని తెలిపారు. మోదీ ప్రభుత్వం చెప్పిందే కాదు చెప్పనివి కూడా చేసి చూపెడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఆయుశ్మాన్ భారత్ కింద రూ.5లక్షల వరకు ఆరోగ్యభీమా అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వమని ఆయన అన్నారు. 60 ఏళ్ళు దాటిన వృద్దులకు కూడా అయుశ్మాన్ భారత్ పథకం వర్తింపజేస్తామని ప్రకటించారు. 4కోట్ల రెండు పడకల గదుల నిర్మాణం చేశామని, రాబోయే అయిదేళ్ళలో మరో మూడు కోట ఇళ్ళను నిర్మిస్తామని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కె సి ఆర్, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రజలకు అందించడంలో విఫలం అయ్యారని ఆగ్రహించారు.

అవి రజాకర్ పార్టీలే..

కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు రజాకర్ల ఎజెండాను అమలు చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. తబ్లీగి జమాతే చెప్పినట్టు చేయడం మూడు పార్టీలకు శిరోదార్యం అయ్యిందని, వీరంతా రజాకర్ల మద్దతుదరులేనని దుయ్యబట్టారు. శ్రీరాముడిని ద్వేషించడం, సనాతన ధర్మాన్ని వ్యతిరేకించడం, దేశ ద్రోహులకు టికెట్లు ఇవ్వడం వీరి దేశభక్తిని తెలియజేస్తున్నాయని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి పార్టీలకు ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

జగదల్పూర్-పెద్దపల్లి-నిజామాబాదు రోడ్డు..

జాతీయ రహదారుల నిర్మాణానికి మోదీ ప్రభుత్వం పెద్దపీట వెస్తున్న నడ్డా 450 కిమి విస్తీర్ణం గల జగదల్పూర్-పెద్దపల్లి-ధర్మపురి-నిజామాబాద్ జాతీయ రహదారిని త్వరలో పూర్తి చేతామని హామీ ఇచ్చారు. ఇప్పటికే తెలంగాణాకు మూడు వందేభారత్ రైల్లు, భారతమాలా పేరుతో 5కారిడార్లు నిర్మిస్తున్నట్లు వివరించారు. రామగుండం ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీని తెరిచి స్థానిక యువతకు ఉద్యోగాల కల్పన చేశమన్నారు. అంతకుముందు ఆయన భారతరత్న, భారత మాజీ ప్రధాని దివంగత పివి నరసింహరావును ఆయన స్మరించారు.

కుటుంబపాలనను అంతమొందిస్తా..:పార్లమెంటు అభ్యర్థి గోమాసే శ్రీనివాస్

ఇక్కడి ప్రజల సొమ్ముతో ఇతర రాష్ట్రాల్లో వ్యాపారాలు చేస్తున్న వివేక్ వెంకటస్వామి కుటుంబ పాలనను అంతమొందిస్తానని బిజెపి అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ శపథం చేశారు. 40యేళ్ళుగా పెద్దపల్లిని ఒకే కుటుంబం పాలిస్తోందని, ప్రజల కనీస అవసరాలను పట్టించుకునే తీరిక వారికి లేదని విమర్శించారు. పెద్దపల్లిలో బిజెపి జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

కదిలివచ్చిన కాశాయ సైన్యం..

పెద్దపల్లి పార్లమెంటు సీటులో విజయావకాశాలు అధికంగా ఉండటంతో అధిష్టానం ఈ నియోజకవర్గంలో ప్రత్యేక దృష్టిని సారించింది. జాతీయ అధ్యక్షుడి హోదాలో నడ్డా మొదటిసారి పెద్దపల్లికి రానుండటంతో పెద్ద ఎత్తున జనాలను సభకు తరలించారు. అన్ని గ్రామాల నుండి కాశాయ సైనికులు భారీగ తరలివచ్చారు. సభా ప్రాంగనం అంతా జైశ్రీరాం, భారత్ మాతా కీ జై, మోదీమోదీ నినాదాలతో దద్దరిల్లింది. ఈ బహిరంగ సభలో పార్లమెంటు బిజెపి అభ్యర్థి గోమాసే శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, పెద్దపల్లి ఎంపి వెంకటేష్ నేత, దళిత మోర్చా ఉపాధ్యక్షుడు ఎస్.కుమార్, మాజీ ఎమ్మెల్సి రామచంద్రారెడ్డి, పార్లమెంటు ప్రభారి నరేందర్రెడ్డి, సుహాసినిరెడ్డి, రమేష్, చంద్రుపట్ల సునీల్ రెడ్డి, ఎరబెల్లి రఘునాథ్ రెడ్డి, సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి , గీత, రాంరెడ్డి, కందుల సంధ్యారాణి, కొయ్యల ఏమాజీ తదితరులు హాజరయ్యారు.

06-05-2024
పెద్దపల్లి లోకసభ

దేశంలో ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

- కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే ఉపాధి హామీ కూలి 400 అమలు చేస్తాం ఎమ్మెల్యే విజయరమణారావు

ఓదెల/ పెద్దపల్లి మే 06. (అక్షరం న్యూస్) : సోమవారం ఉదయం ఓదెల మండలంలోని కొలనూరు, గోపరపల్లి గ్రామాలల్లో పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ ఉపాధి హామీ కూలీలను కలిసి కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే విజయ రమణారావు కోరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజ్జన్న మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 5 గ్యారంటీలను అమలు చేస్తున్నామని కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని అదే విధంగా వర్షాకాలం పంట నుండి రైతులకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని స్వామినాథన్ కమిటీ రిపోర్ట్ ఆధారంగా ప్రతి పంటకు మద్దతు ధరతో పాటు చట్టబద్ధత కల్పిస్తాం అంటూ తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేద మహిళ బ్యాంకు ఖాతాలో లక్ష రూపాయలు వేస్తాం. ఉపాధి హామీ పథకాన్ని దేశంలో ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని ప్రధాని నరేంద్ర మోడీ 10 సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకం కింద నిధులు తగ్గించడం తప్ప కనీసం పని దినాలు కూడా పెంచలేదనీ విమర్శించారు.

కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారంలోకి రాగానే వంద రోజులు ఉన్న ఉపాధి కూలీ పని దినాలను 200 రోజులు చేస్తాం మరియు రోజువారి కూలీ 400కు పెంచుతాం అంటూ ఈ నేల 13వ తేదిన జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపగానీ సారయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, కృష్ణా, గుండేటి ఐలయ్య యాదవ్, సింగల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, గోపు నారాయణ రెడ్డి, బైరి రవి గౌడ్, డిల్లీ శంకర్,మాదాసు సతీష్, జైపాల్ రెడ్డి, శ్రీనివాస్, గట్టు ,కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఉపాధి హామీ కూలీలు మరియు తదితరులు పాల్గొన్నారు.

గడ్డం వంశీ కృష్ణ గెలుపు కోసం బైక్ యాత్ర

ఓదెల/ పెద్దపల్లి మే 06(అక్షరం న్యూస్): శ్రీ మల్లికార్జున దేవస్థానం నుండి ఆదివారం గడ్డం వంశి గెలుపు కోసం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బైక్ యాత్ర ప్రారంభించిన గడ్డం వంశీ వీరాబిమానులు సామ రాజేందర్ పలకల సాగర్ రెడ్డి తుంగని అశోక్ కొత్తిరెడ్డి రంజిత్ రెడ్డి అలివేలు తిరుపతి రెడ్డి మిట్టపల్లి సారయ్య శ్రీమంతుల చంద్రమౌళి జక్కుల మహేందర్ పార్లమెంటు నియోజకవర్గం లో పలు ఎమ్మెల్యే నియోజకవర్గం లో ఎంపీ అభ్యర్థి గడ్డం వంశి గెలవాలని పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ చేస్తున్నట్లు తెలిపారు తప్పకుండా ప్రతి గ్రామాన్ని తాకట్టు వంశీ గెలుపు కోసం తమ ప్రయత్నం చేస్తున్నట్లు వారు తెలిపారు.

16, 17 వార్డులో కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం

- వెలిచాలా రాజేంద్ర రావును భారీ మెజార్టీతో గెలిపిస్తేనే కరీంనగర్ అభివృద్ధి సాధ్యం.

- బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి.

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మే - 06 (అక్షరం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం లో16, 17 వ వార్డులో గడప గడప కాంగ్రెస్ పార్టీ ప్రచార భాగంలో ఎంపీ అభ్యర్థి అయిన వెలిచాల రాజేందర్ ని చేతు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీతోనే బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా ఉంటదని మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ అనిఅనేక ప్రాజెక్టులు కట్టిన ఘనత రైతాంగాన్ని ఆదుకున్న ఘనత కార్మిక కర్షకులను ఆదుకున్నఘనత కాంగ్రెస్ పార్టీ అని కేంద్రంలో బిజెపి వస్తే నిత్యవసర వస్తువులు గాని ముడిసరుకులు గాని అత్యధికంగా జీఎస్టీ ద్వారా పన్ను వేసే పరిస్థితిలో ఉంటది కాబట్టి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి కోరారు. 17 16 వార్డుకు సంబంధించిన నాయకులు కూరగాయల కొమురయ్య, వంగల శీను, దాడి మల్లేశం, తోటలహరి, అంబాటి చందు, తోటరాజు, అరుణ్ తేజ చారి, బొందల మహేష్, గిన్నెల రవి, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు..

ప్రశాంతంగా ముగిసిన ఈసెట్ ప్రవేశ పరీక్ష

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 06 అక్షరం న్యూస్ : తెలంగాణ స్టేట్ ఈసెట్ ప్రవేశ పరీక్ష సోమవారం మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో ప్రశాంతంగా ముగిసింది. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించిన అనంతరమే హాల్లోకి అనుమతించారు. పరీక్షకు 150 మంది విద్యార్థులకు గాను ఇద్దరు విద్యార్థులు గైర్హాజరైనారని, 148 మంది పరీక్ష వ్రాసినట్టు కళాశాల ప్రిన్సిపల్ చెరుకు శ్రీధర్రెడ్డి తెలిపారు. ఏ ఒక్కరు పరీక్షకు ఆలస్యంగా హాజరు కాలేదన్నారు. రామగిరి పోలీసులు బందోబస్తు నడుమ ప్రవేశ పరీక్ష ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సజావుగా సాగింది.

బోయినపల్లి వినోద్ కుమార్ కి తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు

రాజన్న సిరిసిల్ల /వేముల వాడ, మే - 06 (అక్షరం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం లో 7 మండలాల తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు,తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి మాట్లాడుతూ గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో బీసీలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, బీసీ ల ఆత్మగౌరవాన్ని నిలిపినది కెసిఆర్ ప్రభుత్వం, మరియు బీఆర్ఎస్ పార్టీ. బీసీ బందు, హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యం, హాస్టల్ విద్యార్థులకు 20% మిస్ చార్జీలు పెంపు, విదేశీ చదువులకు ప్రోత్సాహకాలు, గురుకులాలు, తో పాటు సబ్బండ బిసి కులాలను, కుల సంఘాలను, ప్రోత్సహించిన బీఆర్ఎస్ పార్టీకి మా సంపూర్ణ మద్దతు ఇస్తున్నాము. కరీంనగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీ బోయినపల్లి వినోద్ కుమార్, కరీంనగర్ అభివృద్ధి ప్రదాత, స్మార్ట్ సిటీ తేవడం, మెడికల్ కళాశాల, జాతీయ రహదారులు తీసుకురావడం, ఇక్కడ ప్రజలకు రైలు సదుపాయం కల్పించడంతో పాటు, రాష్ట్రంలోని అనేక ప్రాజెక్టులకు అనుమతులు కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి, పార్లమెంట్లో మాట్లాడి, తీసుకురావడంలో విశేష కృషి చేసినారు, ఇలాంటి విద్యావంతుడు, విశేష అనుభవం కలిగిన వారు, సమస్యలను అర్థం చేసుకొని వాటి పరిష్కారానికి కొట్లాడి, సాధించగల శక్తివంతుడు. పార్లమెంట్లో అత్యధిక ప్రశ్నలు అడిగి, సాధించిన వ్యక్తిగా, బోయినపల్లి వినోద్ కుమార్ కి తెలంగాణ బిసి సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు తెలిపాలని నిర్ణయించుకొని మద్దతు తెలియజేస్తున్నాము. కాబట్టి కరీంనగర్ పార్లమెంట్ ప్రజలారా.. ఈ ప్రతిష్టాత్మమైన లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ని భారీ మెజార్టీతో గెలిపించుకొని పార్లమెంటుకు పంపి మన ప్రాంత, రాష్ట్ర అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి బాటలు వేసుకుందాం. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ పెంట అజయ్ పటేల్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ కాల్వ మధుబాబు, గడ్డి మల్లేష్ యాదవ్, లింగం రాజేష్, ఉరిడి బాపిరెడ్డి, జి.శ్రీధర్, జి శ్రీకాంత్, పార్వతి మహేష్, సాయి కృష్ణ, దేవయ్య, గవాస్కర్, రాజు, రమేష్, పరశురాములు, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.